ఆంధ్రభూమి

# ప్రసూతి ఆస్పత్రికి నాప్‌కిన్ వెండింగ్ మిషన్ విరాళం

తిరుపతి, జూన్ 21: తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి రుయా ఆస్పత్రి అభివృద్ధికమిటీ సభ్యులు చిన్నబాబు అభ్యర్థన మేరకు మెడికో అబ్రాడ్ సంస్థ డైరెక్టర్ లావణ్య శానిటరీ నాప్‌కిన్ వెండింగ్ మిషన్‌ను గురువారం విరాళంగా అందించారు. దీనిని ప్రసూతి ఆస్పత్రి ఇన్చార్జ్ పర్యవేక్షకులు భారతికి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ భారతి మాట్లాడుతూ ఈ యంత్రం ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన మహిళలు ఎదుర్కొనే నెలవారి సమస్యలకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. మెడికో అబ్రాడ్ సంస్థ డైరెక్టర్ లావణ్య మాట్లాడుతూ మహిళలు నెలవారి రుతుక్రమంలో మూడు రోజులు ఎన్నో సమస్యలకు లోనవుతుంటారన్నారు. ఆర్థిక స్తోమతలేక అవగాహనా లోపంతో రుతుక్రమ సమయంలో వాడిన వస్త్రాన్నే తిరిగి ఉపయోగిస్తుండటంతో కొన్ని రకాల గర్భాశయ వ్యాధులకు దారితీస్తోందన్నారు. మార్కెట్‌లో ఎన్నోరకాల నాప్‌కిన్స్ అందుబాటులో ఉన్నాయని, వాటిని ఎక్కువ మంది వాడటంలేదన్నారు. అందుకే చిన్నబాబు కోరిక మేరకు ఈ యంత్రాన్ని అందించామన్నారు. చిన్నబాబు మాట్లాడుతూ ప్రసూతి ఆస్పత్రిలో రోజుకు 350 మంది ఇన్ పేషంట్లుగాను అంతకన్నా ఎక్కువగా అవుట్ పేషంట్లుగా చేరుతున్నారని చెప్పారు. రోజుకు 60 ప్రసవాలు జరుగుతున్నాయని, వీరిలో ఎక్కువ మంది మందులు, నాప్‌కిన్స్ కొనుక్కునే స్తోమత లేనివారేనన్నారు. ఇలాంటి వారికి ఈ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూరప్ దేశంలో గోమేల్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీ వైస్ డీన్ ఇహార్ పాల్ట్, ఎస్వీయూ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్ రెడ్డి, పీఆర్వో కిరణ్, రుయా ఆర్‌ఎంఓ డాక్టర్ శ్రీహరి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ షాహీం, హరిత, జగీలాగోపి, హేమాద్రి, జితేంద్ర, అశోక్, నర్సులు పాల్గొన్నారు.



తిరుపతి ప్రసూతి ఆసుపత్రికి నాప్‌కిన్ వెండింగ్ మిషన్‌ను విరాళంగా సూపరింటెండెంట్ భారతికి అందిస్తున్న మెడికో అబ్రాడ్ సంస్థ డైరెక్టర్ లావణ్య, యూరప్ దేశం మెడికల్ యూనివర్శిటీ వైస్ డీన్ ఇహార్ ఫాల్ట్, రుయా అభివృద్ధి కమిటీ సభ్యులు చినబాబు

**Page No:- 5, Date: 22/06/2018, Friday**

**Chittoor Edition**